
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
ఆదివారం 4 ఫిబ్రవరి 2024



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

# గ్రామాల అభివృద్ధే...
# ప్రభుత్వ లక్ష్యం..!

: వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

- 175 లక్షల రూపాయలతో వివిధ నిర్మాణాలకు శంఖు స్థాపన.
- ఆడ పిల్లలకు ఆర్థిక సహాయం.
- ఆడపిల్లలకు చదువు ఆయుధం
- చదువుతో సంస్కారం అలవడుతుందన్నరు
- మంచి నడవడి మంచి ఆలోచనలు చదువు ముఖ్యం
- ధరణి తీసివేసిన తర్వాత భూమి సమస్యలు తీర్చి భూమి పై హక్కులు







రేగోడ్ /మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం అని, గ్రామాల అభివృద్ధి వల్ల ప్రజల జీవితాలలో మార్పులు వస్తాయనీ రాష్ట్ర వైద్య ఆరోగ్య, శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.స్థానిక మెదక్ జిల్లా లోని రేగోడ్ మండలం ,టీ లింగంపల్లి,మర్పల్లి, అర్ ఇటిక్యాల ,జగిర్యాల లలో ప్రజలతో ,దళిత కాలనిల లో తిరుగుతూ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన చేశారు.

వివరాలు 2లో

# పోలీస్ వ్యవస్థపై...
# నమ్మకం పెంచాలి

- ప్రతిభ కనబరిచిన పోలీస్ లకు ప్రశంసా పత్రాలు అందజేత.
- కేసులలో శిక్షల శాతం (కన్విక్షన్ రేట్) పెంచాలి.
- కేసులలో నిందితులకు శిక్షలు పడేటట్లు కోర్టు కానిస్టేబుల్ కీలక పాత్ర వహించాలి.
- నాన్ బేలబుల్ వారెంట్స్ ఎగ్జిక్యూటివ్ చేయాలి.
- బాధితులకు న్యాయం జరగాలంటే కేసుల్లో నిందితులకు శిక్షలు పడాలి.
- క్రమశిక్షణతో పారదర్శకంగా విధులు నిర్వహించాలి



: సిపి అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్, కేసులలో శిక్షల శాతం (కన్విక్షన్ రేట్) పెంచాలని , వివిధ ప్రతి ఒక్క కోర్టు కానిస్టేబుల్ కోర్టు క్యాలెండర్ తయారు చేసుకోవాలని సిపి అనురాధ సూచించారు. కోర్టు డ్యూటీ నిర్వహించే సిబ్బందితో శనివారం రోజున కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కోర్టుల వైజ్ గా కోర్టు క్యాలెండర్ తయారు చేయాలని తెలిపారు.

వివరాలు 2లో

# ఒక వికెట్...
# పడింది..!







- సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ సప్లయర్స్ క్వారీ సీజ్..!
- సంవత్సరం తర్వాత కళ్ళు తెరిచిన అధికారులు..!

పటాన్ చెరు రూరల్/ సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; లక్దారం గ్రామంలో నిర్వహింపబడుతున్న క్వారీలలో సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ సప్లయర్స్ సంస్థ క్వారీనీ శనివారం అధికారులు సీజ్ చేశారు.లక్దారం క్రషర్ల భాగోతంపై ఫిర్యాదుల మేరకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ టాస్క్ ఫోర్స్ కమిటీని వేసి విచారణ చేపట్టారు.

వివరాలు 2లో

# ప్రత్యేక అధికారులు
## సమర్థవంతంగా సేవలు అందించాలి



- తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళికాబద్దంగా వ్యవహరించాలి
- ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- 7 నుండి 15 వరకు గ్రామ పంచాయతీలలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖమంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



వివరాలు 2లో

# గ్రామాల అభివృద్ధే... ప్రభుత్వ లక్ష్యం..!



మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మట్లాడుతూ రేగొడు మండలాల్లోని వివిధ గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు అయినా త్రాగునీరు,మురుగు నీటి కాల్వలు ,సీసీ రోడ్స్,ఇతర గ్రామాలలో భావనల నిర్మణాల కోసం 175 లక్షల రూపాయలతో వివిధ నిర్మాణాలకు శంఖు స్థాపన చేశారు.దళిత కాలనీలలో తిరుగుతూ సమస్యలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.దళితుల కాలనీలలో త్రాగునీరు,మురికి కాలువ లు, విద్యుత్ స్తంభాల ల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ధరణి తీసివేసిన తర్వాత భూమి సమస్యలు తీర్చి ,భూమి పై హక్కులు కల్పిస్తామని చెప్పారు.

## ఆడ పిల్లలకు ఆర్థిక సహాయం

రేగొడు మండల కేంద్రం లో దళిత కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశం లో రమేష్ అని వ్యక్తి తనకు బార్య చనిపోయిందని , ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని ,గత ప్రభుత్వం లో సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేస్తే రాలేదని ,మంత్రి కి మొరపెట్టుకున్నాడు.మంత్రి దామోదర రాజనర్సింహ మానవతా దృక్పథంతో ఇద్దరు ఆడపిల్లలకు ఒక్కొరికీ 50 వేల చొప్పున ఇద్దరికి లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తానని మానవతా దృక్పథంతో హామీ ఇచ్చారు. ఇద్దరు ఆడపిల్లల తండ్రి రమేష్ సంతోషం వ్యక్తం చేశారు.

## ఆడపిల్లలకు చదువు ఆయుధం

మెదక్ మండల రేగొడు లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం , మోడల్ స్కూల్,కళాశాలలో జరిగిన సమావేశం లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఆడపిల్లలకు చదువు ఆయుధం అన్నారు. చదువుతో సంస్కారం అలవడుతుందన్నరు. మంచి నడవడి ,మంచి ఆలోచనలు చదువు ముఖ్యం అన్నారు.చదువుకొని సమాజం లో బాధ్యత గా ఉండాలన్నారు. ప్రశ్నించడం అనేది చదువు వల్ల వస్తుందన్నారు. మాతృ భాషలో ప్రేమతో ఉండాలన్నారు. ఇతర భాషలను గౌరవించాలని ,సబ్జెక్ట్ ల పై పట్టు సాధించాలన్నారు. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల లో మౌలిక సదుపాయాల కొనం 85 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, డీఈఓ రాధా కిషన్,మెదక్ ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్ , జెడ్పిటీసి యాదగిరి, స్థానిక ప్రజాప్రతినిధులు సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.



# ఒక వికెట్... పడింది..!

మొదటిపేజీ తరువాయి...

కమిటీ ఏర్పడిన ఏడు రోజుల్లోనే సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ సప్లయర్ సంస్థ క్వారీనీ అధికారులు సీజ్ చేశారు.ఈ సంస్థ యాజమాన్యం మైనింగ్ నిబంధనలను నామమాత్రం కూడా పాటించడం లేదని కాలుష్య నియంత్రణ శాఖ నిబంధనలు ఉల్లంఘించారని క్వారీనీ సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఆర్డిఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ లక్దారం గ్రామ పరిధిలోని 37 క్రషర్ల యాజమాన్యాలు మైనింగ్ నిబంధనలను పాటించడం లేదని అన్నారు.టాస్క్ ఫోర్స్ కమిటీ పూర్తి నివేదిక రెండు రోజుల్లో రానుందని నివేదిక ఆధారంగా నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. యాజమాన్యాలు మైనింగ్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయనతోపాటు మైనింగ్ ఏ.డి మధుకుమార్, కాలుష్య నియంత్రణ శాఖ ఈ.ఈ గీత,ఏ.ఈ శ్రవణ్,తాసిల్దార్ భాస్కర్,సీఐ ప్రవీణ్ రెడ్డి, ఆర్.ఐ కాజా పాల్గొన్నారు

## కొండను తొవ్వారు.. ఎలుకను పట్టారు..

### సంవత్సరం వరకు కళ్ళు మూసుకున్న అధికారులు.?

సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ సప్లయర్స్ యాజమాన్యం కాలుష్య నియంత్రణ శాఖ నిబంధనలను నామమాత్రంగా నైనా పాటించడం లేదని విచారించిన కేంద్ర కాలుష్య అధికారులు గత సంవత్సరం 10/03/2023 నాడు ఈ క్వారీని సీజ్ చేయాలని ఆదేశించారు.అయితే సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ సప్లయర్స్ యాజమాన్యం నిర్లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాలను బేకతార్ చేస్తూ ఎదేచ్ఛగా తమ సంస్థను నిర్వహిస్తుంటే కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు కళ్ళు మూసుకున్నారా అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నెలకోసారి తనిఖీలు చేయాల్సిన అధికారులు సీజింగ్ సమాచారాన్ని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి ఎందుకు తీసుకెళ్లలేదో అర్థం కాని ప్రశ్న..?అయితే సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ సంస్థ రాయల్టీ కట్టకుండానే క్వారీనీ నిర్వహించారా..?అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సంవత్సరం పాటు అనుమతులు లేకుండా తమ సంస్థ నిర్వహించారంటే ప్రభుత్వానికి వందల కోట్ల లూటీ చేశారా..?అన్న అనుమానాలు ఉన్నాయి.అధికారులు విచారణ అని అన్నారు..! సర్వేలు అని అన్నారు..!తీరా గత సంవత్సరం ఇచ్చిన తీర్పును ఇప్పుడు అమలు చేశాం అంటున్నారు..! దీన్నిబట్టి అధికారుల తీరు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉంది అంటూ గ్రామస్తులు విమర్శిస్తున్నారు..!

# ప్రత్యేక అధికారులు సమర్ధవంతంగా సేవలు అందించాలి

మొదటిపేజీ తరువాయి... సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు తమ విధులు బాధ్యతగా నిర్వర్తించి ప్రజలకు సమర్ధ వంతంగా సేవలందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) సూచించారు.పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ హన్మంతరావు లతో కలిసి మంత్రి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు అంకితభావంతో పనిచేస్తూ గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించా లన్నారు. స్పెషల్ ఆఫీసర్లకు వారి అధికారాలు, బాధ్యతలు తెలియడానికి వీలుగా ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.ముఖ్యంగా వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి ఎద్దడి ఉత్పన్నం కాకుండా, ఇంటింటికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించడం, క్లోరినేషన్, పైప్ లైన్ లీకేజీల మరమ్మత్తులు వంటి ప్రతి అంశంపై దృష్టి సారించాలన్నారు. నర్సరీల నిర్వహణ, పన్ను వసూళ్లు వంటి బాధ్యతలను పక్కాగా నిర్వర్తిస్తూ, ఆయా పనులను నిశితంగా పర్యవేక్షణ జరపాలన్నారు. 7 నుండి 15 వరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టి గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జిల్లాలోని 647 గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించామని, ఆయా ప్రత్యేక అధికారులు విధులలో చేరారని,వారికి ఈ రోజు పంచాయతీరాజ్ ఆక్ట్ , ప్రత్యేక అధికారుల బాధ్యతలు, విధులపై శిక్షణ ఇచ్చామని మంత్రికి తెలిపారు. జిల్లాలో వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా అన్ని విధాల ముందస్తు ఆక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని, గ్రామపంచాయతీలలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ప్రత్యేక అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,జెడ్పి సీఈఓ, డీఆర్డీఓ, డీపీఓ ,పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, తదితర శాఖల అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి దిశా, నిర్దేశం చేశారు.

# పోలీస్ వ్యవస్థపై... నమ్మకం పెంచాలి



మొదటిపేజీ తరువాయి... నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలని తెలిపారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సాక్ష్యం చెప్పే సమయంలో సాక్షులకు కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా మోటివేట్ చేయాలని సూచించారు. సాక్షులను షెడ్యూల్ ప్రకారం తప్పకుండా కోర్టులో హాజరు పరచాలని సూచించారు. నాన్ బేలబుల్ వారెంట్ వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ట్రయిల్ బేక్ కావద్దని తెలిపారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ మరియు గ్రేవ్ కేసులలో సంబంధిత సాక్షులను కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా మోటివేట్ చేయాలని అన్నారు. నేరస్థులకు కేసులలో శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. మరియు నేరస్తులలో మార్పు వస్తుందన్నారు, నేరస్తులకు శిక్ష పడితే ప్రజలలో భద్రతా భావం పెరుగుతుందన్నారు. ప్రజల భద్రతా భావాన్ని పెంచడం మనందరి బాధ్యతని తెలిపారు. నేరస్తులకు శిక్షలు పడే విధంగా కోర్టు డ్యూటీ అధికారులు విధులు నిర్వహించాలన్నారు. నాన్ బేలబుల్ వారెంట్స్ పై పెండింగ్ ఎందుకు ఉందో క్లుప్తంగా అడిగి తెలుసుకుని ఎగ్జిక్యూటివ్ గురించి తగు సూచనలు సలహాలు చేశారు. పోక్సో క్రైమ్ అగ్నెస్ట్ ఉమెన్ కేసులలో ఉన్న ప్రాపర్టీని త్వరగా కోర్టులో డిపాజిట్ చేయాలని తెలిపారు. ఫోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో ట్రాయల్ సమయంలో సంబంధిత ఇన్వెస్టిగేషన్ అధికారులు తప్పకుండా మానిటర్ చేయాలని సూచించారు. కోర్టు అధికారులతో సంబంధిత ఏపీపీ, మరియు పిపిలతో మంచి లైజనింగ్ ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. క్రమం తప్పకుండా కోర్టుకు వెళ్లాలని సూచించారు. చార్జిషీట్ కోర్టులో దాఖలు చేసేటప్పుడు సంబంధిత పేపర్లు అన్నీ ఒకసారి చెక్ చేసుకుని దాఖలు చేయాలని చెప్పారు. కోర్టు డ్యూటీ పర్టికల్ లో పారదర్శకంగా విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు అందజేస్తామని తెలిపారు. సమన్స్, వారెంట్ మరియు కోర్టు డిస్పోజల్ కన్విక్షన్, కాంప్రమైజ్, అక్విట్ తదితర సమాచారాన్ని ప్రతి రోజు సిసిటిఎన్ఎస్ లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు, సమన్స్, వారెంట్స్ పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు, ప్రతి శనివారం పోలీస్ స్టేషన్లో సిడిఓ మీటింగ్ నిర్వహించి గత వారం నుండి కోర్టులో జరిగిన ట్రాయల్స్, అక్విటైన కేసుల గురించి, శిక్షలు పడ్డ కేసుల గురించి, సమన్స్, వారెంట్, ఎగ్జిక్యూటివ్ మరియు ఇన్వెస్టిగేషన్లో ఏమైనా పొరపాట్లు ఉంటే ప్రతి ఒక్కరికి తెలియపరచాలని సూచించారు. ఎఫ్ఐఆర్ నుండి చార్జిషీట్ వరకు ప్రతి ఒక్కటి సక్రమంగా ఉండేటట్లు మానిటర్ చేయాలని సూచించారు. తప్పకుండా 60 రోజులలో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని,కోర్టు డ్యూటీ ఆఫీసర్ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి కన్విక్షన్ రేటు పెంచాలని సూచించారు. ప్రతి కోర్టు డ్యూటీ అధికారి నీతి నిజాయితీగా విధులు నిర్వహించాలని సూచించారు. కోర్టు విధుల్లో ప్రతిభ కనబరిచిన రామరాజు సిద్దిపేట వన్ టౌన్, విట్టల్ జగదేవపూర్, సంజీవ్ కోహెడ, శ్రీనివాస్ చిన్నకోడూర్, సూరజ్ బేగంపేట, వెంకట్ చేర్యాల అరుగురు కోర్టు కానిస్టేబుళ్లు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ లా-ఆర్డర్ ఎస్ మల్లారెడ్డి, సిసిఆర్బి సిఐ గురుస్వామి, సిసిఆర్బి ఎస్ఐ అపూర్వ, ఐటీ సెల్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ రాజమల్లు, కోర్టు కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అందరు కృషి చేయాలి



సిద్దిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ.

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద వ్యాపారస్తులకు, ప్రయాణీకులకు, వాహనదారులకు శనివారం రోజున ట్రాఫిక్ సీఐ రామకృష్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు. జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ వినయ్ సాగర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి




సిద్దిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్ : ప్రతి యేటా బహుజన సాహిత్య అకాడమీ ( బీ ఎస్ ఏ) అధ్వర్యంలో 2024 సంవత్సరానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని డి ఎస్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి, బీ ఎస్ ఏ అవార్డ్స్, సిద్దిపేట జిల్లా సెలక్షన్స్ కమిటీ ఇన్చార్జి కుంభాల రమేష్ కోరారు. శనివారం రోజున ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, బిసి అండ్ మైనార్టీల సేవలను , సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులు కళాకారులకు, స్వచ్ఛంద సంస్థలకు, గాయకులకు ఈ అవార్డులను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి 2024 ఫిబ్రవరి 11వ తేదీన తిరుపతిలో జరిగే జాతీయస్థాయి కాన్ఫరెన్స్ లో ఈ అవార్డులను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు 9701100502 నెంబర్ కు ఫోన్ చేయాలని లేదా సిద్దిపేట జిల్లా కోర్టు దగ్గర గాంధీ చౌరస్తా లో ఉన్నటువంటి దళిత సంఘర్షణ సమితి జిల్లా కార్యాలయంలో ఈ దరఖాస్తు ఫారాలను పంపించాలని కోరారు.

ఈ సమావేశంలో డి ఎస్ ఎస్ టౌన్ అధ్యక్షులు ఎండి రజాక్. బీ ఎస్ ఏ ప్రతినిధులు పెరిక శేఖర్, ఎండి రంజాన్ గుండబోయిన సతీష్, బింగి లక్ష్మి, వీరబత్తిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 6న సిద్దిపేటలో...
# కార్యకర్తల సమావేశం

▸▸ హాజరుకానున్న మైనంపల్లి హనుమంతరావు
▸▸ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ కొన్ని నెలల్లో కనుమరుగై పోతుందని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మైనంపల్లి హనుమంతరావును శనివారం రోజున సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6న సిద్దిపేట నియోజక వర్గానికి సంబంధించి పట్టణంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు అట్టి కార్యక్రమానికి మైనంపల్లి హనుమంతరావు హాజరవుతారని నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి పలు సూచనలు చేస్తారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. పదేళ్ల పాలల్లో మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో మిగులు బడ్జెట్ ఉండగా పదేళ్లలో ఆరు లక్షల కోట్లు అప్పులు చేసి తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ కు కర్రు కాల్చి వాతపెట్టారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే గతి పడుతుందని బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. నాయకులు కార్యకర్తలు ఈనెల 6న జరగనున్న సమావేశానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అలాగే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసిన గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు దారిపల్లి చంద్రం ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సూర్య వర్మ గయాజుద్దీన్ గేదరి మధు రాశాద్ మజార్ మాలిక్ అయుబ్య సోహెల్ సాహిల్ బొమ్మల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 6న సిద్దిపేటలో కార్యకర్తల సమావేశం

▸▸ హాజరుకానున్న మైనంపల్లి హనుమంతరావు ▸▸ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ కొన్ని నెలల్లో కనుమరుగై పోతుందని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మైనంపల్లి హనుమంతరావును శనివారం రోజున సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6న సిద్దిపేట నియోజక వర్గానికి సంబంధించి పట్టణంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు అట్టి కార్యక్రమానికి మైనంపల్లి హనుమంతరావు హాజరవుతారని నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి పలు సూచనలు చేస్తారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. పదేళ్ల పాలల్లో మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో మిగులు బడ్జెట్ ఉండగా పదేళ్లలో ఆరు లక్షల కోట్లు అప్పులు చేసి తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ కు కర్రు కాల్చి వాతపెట్టారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే గతి పడుతుందని బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. నాయకులు కార్యకర్తలు ఈనెల 6న జరగనున్న సమావేశానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అలాగే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసిన గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు దారిపల్లి చంద్రం ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సూర్య వర్మ గయాజుద్దీన్ గేదరి మధు రాశాద్ మజార్ మాలిక్ అయుబ్య సోహెల్ సాహిల్ బొమ్మల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులకు...
# సముచిత స్థానం కల్పించాలి

: ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల బాల్ రాజు



మిరుదొడ్డి / సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ముదిరాజ్ లను బీసీ డీ నుంచి ఏకి మార్చాలని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల బాల్ రాజ్ అన్నారు. మండల కేంద్రములో శనివారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగనన నిర్వహించి ముదిరాజులకు జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో సముచిత స్థానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్ జనాభాను అనుసరించి ప్రతి పార్టీ నాలుగు ఎంపీ సీట్లు కేటాయించాలని అన్నారు. ప్రతీ ఎన్నికల్లో ముదిరాజ్ లను కేవలం ఓటు బ్యాంక్ గా చూస్తున్న రాజకీయ పార్టీలకు ముదిరాజులు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మిరుదొడ్డి మండల అధ్యక్షులు తుమ్మల విద్యాసాగర్, ముదిరాజ్ సంఘ మాజీ అధ్యక్షులు తుమ్మల నర్సింలు, ముదిరాజ్ సంఘ మండల నాయకులు కరాడి శివకుమార్, మాజీ ఎంపీటీసీ ,మిరుదొడ్డి ముదిరాజ్ సంఘ నాయకులు గొట్టం బైరయ్య, బోయిని నాగభూషణం, ఉసికే కనకరాజు, మాదూరి రామచంద్రం, పిట్ల నాగరాజు, కానుగంటిరాజశేఖర్, తుమ్మల చంద్రం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పరిశ్రమలకు సమ్మె నోటీసు అందించిన కే. రాజయ్య

**: ఫిబ్రవరి 16న సమ్మెకు యజమానులంతా సహకరించాలి**



జిన్నారం మేజర్ న్యూస్:సిఐటియు అధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతంలోనే మెక్షాన్, మోల్డ్ టెక్, అన్నోరా, శక్తిమాన్, అరబిందో, మైలాన్ తదితర పరిశ్రమలకు ఫిబ్రవరి16 జరిగే సమ్మె నోటీసును శనివారం పలు పరిశ్రమ యజమానులకు అందజేయడం జరిగినది.

ఈ సందర్భంగా సిఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య మాట్లాడుతూ లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని ఆయన అన్నారు, మోడీ ప్రభుత్వం పెట్టుబదిదారులకు అనుకూలంగా వివరిస్తుందని ఆయన విమర్శించారు, కార్మిక చట్టాలను మొత్తం నిర్వీర్యం చేయాలని చూస్తుందని, కార్మిక వర్గం ప్రతిఘటించాలని ఆయన అన్నారు. మతాన్ని రాజకీయాలకు చోప్పించి మూడోసారి అధికరం లోకి రావడం కోసం మోడీ కుట్ర పడ్డారని ఆయన అన్నారు, ధరలు పెరిగాలదల గురించి, నిరుద్యోగం గురించి, ప్రైవేటీకరణ గురించి, దేశంలో జరుగుతున్న అల్లకల్లల గురించి, రైతాంగం గురించి, ఆత్మహత్యల గురించి ఏ ఒక్కరోజు కూడా పార్లమెంటులో చర్చ జరపడం లేదని అన్నారు, మోడీ మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా కార్పొరేట్ విదనా లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని, అన్ని కార్మిక సంఘాల అధ్వర్యంలో సమ్మె జరుగుతుందని, జయప్రదం చేయాలని, పరిశ్రమల యజమానులు సమ్మెకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా నాయకులు నాగేశ్వరరావు, మండల నాయకులు ప్రభు, బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# మైథా ఎన్జీవో సహకారంతో 50 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం

**–డి.అంజయ్య, మండల విద్యాధికారి**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని 7 పాఠశాలల 50 మంది బాలికలకు ?10వేల చొప్పున ?5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు నందికంది,పెద్దాపూర్, నిజాంపూర్,కొల్కుర్, కోనాపూర్,వెంకటాపూర్, వెల్టూర్ పాఠశాలల బాలికలకు ప్రిన్స్ ఫైల్స్ సి.ఎస్.ఆర్ నిధులతో మైథా ఎన్జీవో సంస్థ వారు ఈ ఆర్థిక సహాయం అందించారు. 7 పాఠశాలల 8వ తరగతి మరియు 9వ తరగతి 400 మంది విద్యార్థులకు బ్యాగులు, వ్రాత సామాగ్రి అందించారు. నందికంది,పెద్దాపూర్ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి,జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి డి.అంజయ్య లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్.ఓ రుద్రప్ప, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సిఆర్పి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గావ్ చలో అభియాన్ కార్యక్రమాని విజయవంతం చేయండి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ సదాశివపేట పట్టణ శాఖ అధ్యక్షులు కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో 'గావ్ చలో అభియాన్' కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తోట చంద్రశేఖర్ కోఆర్డినేటర్ గా రావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర బిజెపి పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి గాంచలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో మరియు ప్రతి డివిజన్లో నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ వాటి లబ్ధిని పొందే విధంగా మార్గదర్శనం చేయాలని అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందిన వారి ఇంటికి వెళ్లి వారి అభిప్రాయం తెలుసుకోవాలని కార్యకర్తలు ప్రతి డివిజన్లో 24 గంటలు ప్రజల మధ్య ఉండాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులిమామిడి రాజు గారు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, శ్రీశైలం యాదవ్ శ్రీకాంత్ రాజు మరియు పట్టణ కమిటీ సభ్యులు హోసన్న గారి శ్రీశైలం, గొరిల్లా శివలింగం, పట్నం సురేష్ ,మిరియాల ఆంజనేయులు, సోమశంకర్, సాయి, ఆకాష్ మరియు వెంకటాపురం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# 5న సభ్యత్వ నమోదు



మిరుదొడ్డి / సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈ నెల 5 న భారతీయ కిసాన్ సంఘ్ అధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల కేంద్రంలో ని సీతారాముల కల్యాణ మండపంలో ఉదయం 11 గంటలకు నిర్వహించ బడుతుందని సేంద్రియ వ్యవసాయ జిల్లా కన్వీనర్ సత్తు రాజిరెడ్డి శనివారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇంచార్జీ మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు జశ్వంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని తెలిపారు.రైతుల కోసం , రైతు సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసే కార్యక్రమానికి మండలనీలోనీ రైతులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఎన్ఎస్ఎస్, స్వచ్ఛ భారత్ అధ్వర్యంలో శ్రమ దానం




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాలలో శనివారం రోజున ఎన్ ఎస్ ఎస్, స్వచ్ఛభారత్ అధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో శ్రమదానం చేశారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ రంగు. శ్రుతి రంగు పరుశరాం ,. బి కాం 3వ సంవత్సరం విద్యార్థి , ఉస్మానియా యూనివర్సిటీ స్థాయిలో ప్రీ ఆర్ డి సెలెక్షన్ లో నెగ్గి, ఢిల్లీ కి ఆర్ డి గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ప్రధాని, రాష్ట్రపతి సమక్షంలో పాల్గొనడం, తెలంగాణ ఖ్యాతిని, అచార సాంప్రదాయ ప్రదర్శన లను గూర్చి శ్రుతి బృందం ఢిల్లీ లో ప్రదర్శన చేయడం సంతోషమని కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సీతారాం, ఐ క్యు ఏ సీఐ కో ఆర్డినేటర్ స్రవంతి,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారిణి సువర్ణాదేవి, జ్యోతి, స్వప్న, హరిప్రసాద్, కమలాకర్, కరుణాకర్, సంతోష్, నరేష్, బోధన, బోధనేతర సిబ్బంది శృతిని అభినందించారు.. ప్రపంచ క్యాన్సర్ దినం, అవగాహన కలిగించారు.సభ అనంతరం ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ర్యాలీ నిర్వహించారు.




# రేపటినుండి స్వయంభు శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో కులువైదీరిన స్వయంభు శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల ఐదు నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు సేవా సమితి ట్రస్టు సభ్యులు తెలిపారు మూడు రోజులపాటు నిర్వహించే శంభు దేవాలయ బ్రహ్మోత్సవాల్లో ఐదవ తేదీ సోమవారం రోజున ఉదయము విగ్నేశ్వర పూజ అభిషేకము బండ్లు తిరుగుట ఆరవ తేదీ మంగళవారం రోజున స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము అన్నాభిషకము లక్ష్మి గణపతి హోమం నవగ్రహ రుద్ర మన్య పాశుపత ఆవనము దిష్టికంబాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు ఏడవ తేదీ బుధవారం ఉదయము స్వామి వారి ఎదుర్కోలు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలిపారు కల్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం సాయంత్రం తో పాటు రథోత్సవ ఊరేగింపు జరుపబడును భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి పొందగలరని తెలిపారు.

# వర్తక వ్యాపారులు షాపుల వద్ద చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి

–ప్రత్యేక అధికారి డి ఎల్ పి ఓ వేదవత
–గ్రామ పంచాయతీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం



జగదేవపూర్, మేజర్ న్యూస్ : వర్తక వ్యాపారులు ఈ నెల 5వ తేదీవరకు తమ తమ షాపుల చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని, గ్రామాల్లో ఉన్న హోటల్ యాజమాన్యులు ప్లాస్టిక్ వినియోగించరా దాని వాడినచో కఠిన చర్యలు తీసుకుంటామని ప్రత్యేక అధికారి డి ఎల్ పి ఓ వేదవతి అన్నారు. ఈ సందర్భంగా జగదేవపూర్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతి సిబ్బందితో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి డిఎల్పిఓ వేదవతి శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా త్వరితగతిన పరిష్కారమయ్యే విధంగా చేస్తామని అన్నారు. గ్రామ ఫిర్యాదులు ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామంలో వర్తక వ్యాపారుల నుంచి చెత్త సేకరణ రోజువారి రొటేనిగా కాకుండా సాయంత్రం. 6 గంటల నుంచి రాత్రి. 9 గంటల వరకు చెత్త సేకరణ చేపట్టాలని అన్నారు. అదేవిధంగా వర్తక వ్యాపారులు తమ షాపుల వద్ద చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 5వ తేదీ లోగ వర్తక వ్యాపారులు చెత్తబుట్టలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గ్రామంలో హోటల్ యాజమాన్యం ప్లాస్టిక్ వాడకంపై నిషేధ ఆజ్ఞ చర్యలు చేపడతామని అన్నారు. అదేవిధంగా గ్రామంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ సాగునీరు అందుతున్నాయా లేదా, గ్రామంలో ఇంకేమైనా సమస్యలు ఉన్నా కానీ తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. .ఈ కార్యక్రమంలోఎంపీ ఓ శ్రీనివాస్ వర్మ, పంచాయితీ సెక్రటరీ హరి ప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ మారెడ్డి, బాలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొనడం జరిగింది. ఈ స్వయం పరిపాలన దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.రాజేశ్వర్ గారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చాలా చక్కగా తమ తమ విధులను నిర్వర్తించారని కొనియాడారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఓ.బీరప్ప, ఆజి గా భాగ్యశ్రీ, కలెక్టర్ గా ఖిజ అమన్, అడిజి గా ఖ.కుమార్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొనడం అయినది.

# ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, హాస్టల్ నిర్మాణం కోసం ఆందోల్‌లో స్థలం పరిశీలించిన మంత్రి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; 150 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, హాస్టల్ నిర్మాణం కోసం ఆందోల్ లో స్థల పరిశీలన చేసిన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గం పర్యటనలో అందోల్ – జోగిపేట పాలిటెక్నిక్ కళాశాల పక్కన ఎంతో ప్రతిష్టాత్మకంగా అందోల్ నియోజకవర్గ ప్రజల సౌలభ్యం కోసం నూతనంగా నిర్మించనున్న 150 పడకల ఆసుపత్రి నిర్మాణం, నర్సింగ్ కళాశాల ఏర్పాటు, కళాశాల విద్యార్థుల హాస్టల్ నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. జోగిపేట హైవేకి ఆనుకొని ఉన్న పాలిటెక్నిక్ కళాశాల తోపాటు మెడికల్ కాలేజీ నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని సమకూర్చాలని రెవెన్యూ అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం, అందోల్ పాలిటెక్నిక్ కళాశాల ను ఆకస్మికంగా పరిశీలించారు. ఉమ్మడి రాష్ట్రం లో ఉన్నత విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో పాలిటెక్నిక్ కళాశాలను ఆందోల్ లో ప్రారంభించడం జరిగిందన్నారు. మంత్రి కళాశాలను పరిశీలించారు. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా వర్క్ షాప్ షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. కళాశాల విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. సిబ్బందిని అడిగి కళాశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాస్టల్ భవనాన్ని పరిశీలించారు. ఈ పర్యటన లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను, పాలిటెక్నిక్ కళాశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం , వర్క్ షాప్ షెడ్డు నిర్మాణం చేస్తున్నట్లుగా మంత్రి వెల్లడించారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేసినట్టుగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అందోల్ ఆర్డిఓ పాండు నాయక్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, స్థానిక కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, ప్రవీణ్ , ప్రదీప్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్ గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిదులు, రెవెన్యూ , సర్వే శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వరంగ సంస్థలో ఉద్యోగాలకు రాజబాట 'గేట్'





పటాన్‌చెరు మేజర్ న్యూస్ : గ్రాడ్యుయేట్ అప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్) అనేది ప్రతిష్టాత్మక సంస్థలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు చదవడానికి మార్గం మాత్రమే కాదు, ఇది ప్రభుత్వ రంగ సంస్థలు (పీఎస్ యూ), పరిశోధనా కేంద్రాలు, ఇతర సాంకేతిక విభాగాలలో విస్తృత శ్రేణి ఉపాధి అవకాశాలకు బాటలు వేస్తుందని హైదరాబాద్ లోని ఏస్ (ఏసీఈ) ఇంజనీరింగ్ అకాడమీ అధ్యాపకుడు ఎం. ఎం. త్రినాథ్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని, కెరీర్ గైడెన్స్ కేంద్రం ఆధ్వర్యంలో 'ప్రభుత్వ రంగ సంస్థలలో ఉపాధి అవకాశాలు' అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఇంజనీరింగ్ పట్టభద్రుల భవిష్యత్తును రూపొందించడంలో గేట్ ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు.గేట్ నుంచి మార్కులను సాధించడం ద్వారా భారతదేశంలోని ఐఐఎస్సీ, ఐఐటీలు, ట్రిబుల్ ఐటీలు, ఎన్ఐటీల వంటి ప్రముఖ సాంకేతిక విద్యా సంస్థలలో మాస్టర్స్ (సీజీ)ని అభ్యసించడమే గాక, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగం పొందడానికి ఉపకరిస్తుందన్నారు. మనదేశంలోని ప్రధాన పీఎస్ యూలలో తాజా ఇంజనీరింగ్ పట్టభద్రులకు ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉన్నాయని, ఇక్కడ ప్రాథమిక అర్హత కోసం గేట్ తప్పనిసరి పరీక్షగా పనిచేస్తుందని చెప్పారు. దీనికి అదనంగా, భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో), భారత అంతరిక్ష సంస్థ (ఇస్రో), బాబా అణు పరిశోధనా కేంద్రం (బార్క్) వంటి నాన్-పీఎస్ యూ కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా గేట్ స్కోర్ ల : ఆధారంగా అభ్యర్థులను నియమించుకుంటాయని త్రినాథ్ వివరించారు. అంతేకాక, గేట్ అర్హత కలిగిన విద్యార్థులకు సగటున రూ. 12,400 నుంచి 28,000 వరకు ఉపకార వేతనాన్ని పలు ప్రభుత్వ రంగ సంస్థలు అందజేస్తాయన్నారు. ఔత్సాహిక ఇంజనీర్లు తమ మాస్టర్స్ డిగ్రీని భారతదేశంలో లేదా విదేశాల్లోని అత్యుత్తమ విద్యా సంస్థలలో అభ్యసించాలని త్రినాథ్ సూచించారు. గేట్-అర్హత కలిగిన విద్యార్థులు కేవలం ఒక లక్ష (స్టయిఫండ్ తీసివేసిన తరువాత) ఖర్చు చేయడం ద్వారా మనదేశంలోని అత్యున్నత విద్యా సంస్థలలో మాస్టర్స్ డిగ్రీని అభ్యసించవచ్చని, విదేశాలలో వచ్చే వేతనానికి సమానమైన మొత్తాన్ని మనదేశంలోనే పొందవచ్చని చెప్పారు. అటువంటప్పుడు విదేశీ మాస్టర్స్ కోసం 40 నుంచి 50 లక్షలు ఖర్చుచేసి అదే వేతనాన్ని పొందడం వల్ల ఒనగూనే అదనపు ప్రయోజనం ఏమిటో ప్రతిఒక్కరూ ఆలోచించాలన్నారు. ఏస్ ఇంజనీరింగ్ అకాడమీ అందించే సేవలు, శిక్షణ, స్వల్ప వ్యవధి సర్టిఫికేట్ కోర్సులను త్రినాథ్ వివరించడమే గాక, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

# క్రషర్ బ్లాస్టింగ్‌తో రైతుకు తీవ్ర గాయం : అధికారుల నిర్లక్ష్యం వలనే ఈ ఘటన జరిగింది

## తండావాసుల ఆందోళన.





కంది సూర్య మేజర్ న్యూస్ : బ్లాస్టింగ్ పై మండల అధికారులకు ప్రజావాణిలో వినతులు ఇచ్చిన పట్టించుకోలేదన్నారు. రైతుల పొలాల్లో బ్లాస్టింగ్ తో బండరాయిలు వచ్చి పడుతున్నాయని పేరుకే టాస్కోర్ట్ కమిటీ పెట్టారు.. చేతులు కాలినంక ఆకులు పట్టుకున్నట్టు ఉంది ఈ వ్యవహారం.. కంది మండల పరిధిలోని ఎర్ధనూర్ గ్రామ శివారులో జీఏ. రాక్ క్రషర్కు చెందిన కార్మికులు శనివారం రాళ్లను బ్లాస్టింగ్ చేశారు. అదే సమయంలో అక్కడే ఉన్న ఎర్ధనూర్ తండాకు చెందిన రైతు రమావత్ బీముడు (45) చెయ్యికి పెద్ద రాయి వచ్చి తగిలింది. దీంతో అతడికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అతడిని సంగారెడ్డిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ముందస్తు సూచనలు లేకుండా క్రషర్ నిర్వాహకులు బ్లాస్టింగ్కు పాల్పడంతో ఈ ఘటన చోటు చేసుకుందని గ్రామస్తులు వాపోయారు. వెంటనే సదరు క్రషర్ నిర్వాహకులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని క్షతగాత్రుడిని కుటుంబ సభ్యులతో పాటు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ తండా సర్పంచ్ రాందాస్ డిమాండ్ చేస్తున్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

- విద్యార్థులకు మంచి అలోచనలు చదువు ముఖ్యం
- రూ. ఒక్క కోటి75 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- వైద్య ,ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

## : మంత్రి దామోదర రాజనర్సింహ





రేగోడు సూర్య -మేజర్ న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను అని వైద్య ,ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మండల కేంద్రమైన రేగోడుతోపాటు లింగంపల్లి, మర్పల్లి, ఆర్. ఇటిక్యాలలో మంత్రి పర్యటించి రూ. ఒక కోటి75 లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు అనంతరం ప్రజల వద్దకు వెళ్లి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కస్తూరిబా గాంధీ విద్యాలయం, మోడల్ స్కూల్ పాఠశాలలో మంత్రి ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జయప్రకాష్ కస్తూరిబా గాంధీ ప్రత్యేక అధికారిని స్వయంప్రభ మంత్రికి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలను అందించారు . దత్తాత్రేయ అలయం, శాంతప్ప మహారాజ్ అలయం, గౌసే పాక్ దర్గా లను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, జడ్పిటిసి యాదగిరి ,ఎంపీపీ సరోజన సాయిలు ,వైస్ ఎంపీపీ వినీల వీరప్ప, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా ,మండల యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి రాజేందర్ పాటిల్ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నాగిరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ లు సునీల్ కుమార్, నర్సింలు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్యాం రావు కులకర్ణి, మాజీ ఎంపీటీసీ



అనిత రామ గౌడ్, మాజీ ఎంపిటిసి మన్నె నరేందర్, పిఎసిఎస్ డైరెక్టర్లు నాగేందర్ రావు కులకర్ణి, శివాజీ రావు, డాక్టర్ అక్బర్ అలీ, మాజీ సర్పంచ్ మన్నే విజయభాస్కర్, ప్రదీప్ పాటిల్, హమీదోద్దీన్ ,ఫాజిల్, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు శంకరప్ప, మాజీ సర్పంచ్ సునీత నారాయణ, జెసి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ అంబర్దాస్ రాజేశ్వర్, డివో రాధాకృష్ణ ,తహసిల్దార్ బాల లక్ష్మి ,ఆర్ ఐ ఫెరోజ్ సి ఆర్ పి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేటకు నర్సింగ్ కళాశాల

- భవన నిర్మాణాలకు స్థల పరిశీలన
- పాలిటెక్నిక్ కళాశాల ఆకస్మిక తనిఖీ

## : రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్



అసుపత్రిని మంజూరు చేయించానని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. శనివారం రేగోడు మండల పర్యటనలో భాగంగా మార్గమధ్యలోని అందోలు గుట్టపై 1141 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిలో జేసీబీతో కొనసాగుతున్న చదును పనులను ఆయన పరిశీలించారు. ఈ సర్వేనంబర్‌లో ప్రభుత్వ స్థలం ఏ మేరకు ఉందోనన్న విషయాన్ని ఆర్‌డీవో పాండు, సర్వేయర్ యాదయ్యలను అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ కళాశాల, 150 పడకల మల్టిస్పెషాలిటీ అసుపత్రి, కళాశాల విద్యార్థుల హస్టల్ భవనం నిర్మాణాలకు అవసరమైన స్థలాన్ని సమాకూర్చాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం చదును చేస్తున్న స్థలంలో 16 ఎకరాల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేసి చెప్పగా, ఈ స్థలాన్ని ఏ శాఖకు కేటాయించోద్దన్నారు. అనంతరం సమీపంలోని బాలికల పాలిటెక్నిక్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నత విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేయించానని. కళాశాల, వసతి గృహ భవనాల నిర్మాణాలకు నిధులు అప్పట్లోనే కేటాయించానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కళాశాలలోని మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. కళాశాలలోని విద్యార్థినీలతో ముచ్చటించారు. విద్యాబోధన. హస్టల్ వసతి, ఇతరత్రా వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. మీరంతా ఏఏ ప్రాంతాల నుంచి వచ్చారని అడుగగా, రాష్ట్ర నలుమూలల ప్రాంతాల పేర్లు చెప్పడంతో ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. నేను చేసిన కృషి, పడిన తపన వృదా కాలేదంటూ అక్కడున్న వారితో ఆయన చెప్పడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందోలు ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా గతంలో పనిచేశానని, ప్రస్తుతం కూడా ఆదే విధంగా అభివృద్ధి పనులు చేపడతానని ఆయన తెలిపారు. ఆయన వెంట ఆర్‌డీవో పాండు నాయక్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, స్థానిక కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, హరికృష్ణాగౌడ్, పీ.ప్రవీణ్ కుమార్, ఆర్.ప్రదీప్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్ గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిదులు, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

అందోలు నియోజకవర్గంలోని విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం, అభివృద్ధి పనులను చేపట్టేందుకు సుమారుగా రూ.6 కోట్ల వరకు నిధులు మంజూరైనట్లు మంత్రి దామోదర్ తెలిపారు. జోగిపేటలోని నెహ్రూ డిగ్రీ కళాశాల ప్రహారీ గోడ నిర్మాణానికి రూ.71.67 లక్షలు. జూనియర్ కళాశాల ప్రహారీకి రూ.64.18 లక్షలు. అందోలులోని పాలిటెక్నిక్ కళాశాల ప్రహారీ, వర్క్‌షాప్ షెడ్‌కు రూ.75.22 లక్షలు, అందోలు కేజీబీవీ స్కూల్ బ్యాలేన్స్ పనుల పూర్తికి రూ.96.77 లక్షలు, మునిపల్లిలో మోడల్ స్కూల్‌లో వాటర్ సప్లయ్, పెయింటింగ్, ఇతర మరమ్మత్తుల కోసం రూ.50.20 లక్షలు. పుల్కల్ మండలం బస్వాపూర్‌లోని బాలికల వసతి గృహ బ్యాలేన్స్ పనుల కోసం రూ.53.41 లక్షలు, పుల్కల్ మండలం శివ్వంపేట పాలిటెక్నిక్ కళాశాల వద్ద సీసీ రోడ్డు కోసం రూ. 1.08 కోటి నిధులను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పనులకు దాదాపుగా టెండర్ ప్రక్రియ కూడా పూర్తి కావొస్తుందని, త్వరలోనే పనులు పూర్తవుతాయన్నారు.

# పంచాయతీ పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని ఇందూర్ గ్రామంలో సర్పంచ్ ,ఉప సర్పంచు,వార్డ్ మెంబర్ ల పదవీకాలం జనవరి 31వ తారీకు తో ముగిసిన సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం నాడు ఇందూర్ గ్రామ సర్పంచ్ తుల్జమ్మ మొగులయ్య పంచాయతీ పాలకవర్గాన్ని ఎంపిటిసి వీణ రాణి మహంకాళి అధ్వర్యంలో మరియు గ్రామస్తులు, పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది, సర్పంచ్ తుల్జమ్మ మొగులయ్య మాట్లాడుతూ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేయడంలో ప్రతిఒక్కరి సహకారం మారువలేనిదని,ఈ సందర్భంగా తనకు అన్నివిధాల సహకరించిన ఉప సర్పంచ్ కు, వార్డ్ మెంబర్స్ కు, పంచాయతీ సిబ్బందికి,అధికారులకు ,నాయకులకు, గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ తుల్జమ్మ మొగులయ్య, ఎంపీటీసీ వీణ రాణి మహంకాళి,పంచాయతీ కార్యదర్శి నాగరాజు, మరియు పంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గావు చలో అభియన్ ప్రోగ్రామ్..

సంగారెడ్డి మెజర్ న్యూస్ : బీజేపీ కేంద్ర పార్టీ చేపట్టిన గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు సంగారెడ్డి పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ప్రసాది రవిశంకర్ అధ్యక్షతన గావ్ చలో అభియాన్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా ఉపాధ్యక్షులు పులిమామిడి రాజు హాజరు కావడం జరిగింది ఛ సందర్భంగా వారు మాట్లాడుతూ గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి చేరేలా, ప్రతి ఒక్కరికీ కేంద్ర పతకాలు మోడీ చేస్తున్న అభివృధి తెలిసేలా చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఎంతైనా ఉందని అన్నారు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ గెలుస్తామని ధీమా వ్యక్తంచేశారు ఈ కార్యక్రమాన్ని అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని కోరారు. ఈ వర్క్ షాప్ లో రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు యశ్వంత్ ,సంగారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్స్ మందుల నాగరాజు, కసినివాసు మరియు మురళీధర్ రెడ్డి, భవాని ,దుర్గయ్య,సత్యనారయణ పట్టణంలో ఉన్న వివిధ మోర్చాల అధ్యక్షులు, శక్తి కేక ఇంచార్జు,పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## రెసోనెన్స్‌లో...
# రెసో దర్పణ్ వేడుకలు

రామచంద్రపురం మేజర్ న్యూస్ : పటాన్‌చెరువులోని రెసోనెన్స్ గురుకుల క్యాంపస్‌లో 'రెసో దర్పణ్' థీమ్‌తో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ విచ్చేశారు. రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఐఐటీ-జేఈఈ, నీట్, జేఈఈ (మెయిన్స్ ' అడ్వాన్స్‌డ్), ఇంజినీరింగ్/మెడికల్/కామర్స్/లా ప్రవేశ పరీక్షల శిక్షణలో అగ్రగామిగా ఉంది. ఈ వేడుకలకు డీఈవో ఎస్ వెంకటేశ్వర్లు, పటాన్‌చెరువు ఎంఈవో పీపీ రాథోడ్, భానూర్ పీఎస్ ఎస్ హెచ్ వో రవీందర్ రెడ్డి, ప్రత్యేక అతిథులుగా అభిజ్ఞ - మిస్ పర్ఫెక్ట్ మూవీ టీమ్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ గత రెండేళ్లుగా రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అకడమిక్, హోలిస్టిక్ ఎడ్యుకేషన్‌లో ఒక వెలుగు వెలిగిందన్నారు. సంస్కృతి, క్రీడలు, వివిధ పాఠ్యేతర కార్యకలాపాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మా నిబద్ధత పాఠ్య పుస్తకాలను మించి ఉందన్నారు. చిన్నదైనా పెద్దదైనా ప్రతి విజయాన్ని జరుపుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. గైడెన్స్ అనేది తరగతి గదికి మించి అందించాలన్నదే లక్ష్యమన్నారు. రెసోనెన్స్ లో అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వీరు విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తారన్నారు. ప్రతి విద్యార్థి పూర్తి సామర్థ్యాన్ని చేరుకునేలా ప్రోత్సహిస్తారని చెప్పారు. అచంచలమైన నిబద్ధతే మా విజయానికి మూలస్తంభం అన్నారు. రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రేరణ, సంరక్షణ అనేవి కేవలం పదాలు మాత్రమే కాదని, అవి మా విధానంలో అంతర్భాగాలని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిగతంగా కూడా ఎదగడానికి ప్రోత్సహించే వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. అకడమిక్, క్రీడలు, ఇతర కార్యకలాపాలు, ఆదర్శప్రాయమైన ప్రదర్శనల వరకు ప్రతి విజయం మా విద్యార్థుల కృషి, అంకితభావానికి నిదర్శనమన్నారు. అకడమిక్ జీవితంలోని కష్టాలలో కూడా పాఠశాల గుర్తుండిపోయేలా చేసే ఆహ్లాదకరమైన క్షణాలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తామన్నారు. తమ పిల్లల చదువులు మాకు అప్పగించి, మాతో భాగస్వాములైన తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులను కూడా ప్రశంసించారు. వీరిలో ప్రతి ఒక్కరూ మా అసాధారణ కథలో అంతర్భాగం అన్నారు. ఈ సంతోషకరమైన వేడుకను, రెసో దర్పణ్ స్ఫూర్తిని ముందుకు తీసుకువెళదామన్నారు. ఉజ్వల భవిష్యత్తును సృష్టిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యాసకుల కుటుంబాలతో సహా 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రెసోనెన్స్ హైదరాబాద్ గురించి గత ఇరవై సంవత్సరాలుగా ఐఐటీ, జేఈఈ, నీట్ కోచింగ్‌లకు దేశంలో ప్రసిద్ధి చెందిన ఇనిస్టిట్యూట్ రెసోనెన్స్. ఇటీవల సంవత్సరాలలో హైదరాబాద్‌లోకి ప్రవేశించింది. భారతదేశంలో వేలాది మంది ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ ఔత్సాహికులకు శిక్షణ ఇచ్చింది. రెసోనెన్స్ కోటా తన 20 ఏళ్ల విజయ పరంపరను హైదరాబాద్‌కు తీసుకువచ్చింది.












రెసోనెన్స్ హైదరాబాద్ డైరెక్టర్ పూర్ణచంద్రరావుచే నిర్వహించబడుతున్న ఒక గౌరవప్రదమైన సంస్థ. ఇది అత్యుత్తమ స్టడీ మెటీరియల్‌ని అందిస్తుంది. విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు కోటాలోని అత్యుత్తమ అధ్యాపకులను కలిగి ఉన్నందుకు రెసోనెన్స్ గర్విస్తుంది. బాగా పరిశోధించిన సిలబస్, బోధనా పద్ధతులతో పాటు విద్యార్థులు అకడమిక్స్‌లో రాణించడమే కాకుండా జీవితానికి కూడా సిద్ధంగా ఉన్నారని నిర్ధారించడానికి విద్యార్థులకు మార్గదర్శకత్వ కార్యక్రమాన్ని కూడా అందిస్తుంది. హైదరాబాద్‌లోని మాదాపూర్, తార్నాక, వెస్ట్-మారేడ్‌పల్లి, దుండిగల్, మేడ్చల్, కూకట్‌పల్లి ఈ ఆరు ప్రాంతాలలో తొమ్మిది క్యాంపస్‌లు కలవు. డే స్కాలర్ కూడా కలదు. బాలికలు, అబ్బాయిలకు హాస్టల్ సౌకర్యం కూడా ఉంది. గత 20 ఏళ్లలో 46,000 పైగా రెసోనెన్స్ విద్యార్థులు ఐఐటీ, 2,50,000 పైగా రెసోనెన్స్ విద్యార్థులు ఎన్ఐటీలకు అర్హత సాధించారు. గత పదేళ్ళలో 17000 పైగా రెసోనెన్స్ విద్యార్థులు మెడికల్ సీట్లకు అర్హత సాధించారు. కోవిడ్ పరిస్థితులు ఉన్నప్పటికీ గత మూడు విద్యా సంవత్సరాల్లో రెసోనెన్స్ హైదరాబాద్ వరుసగా జేఈఈ మెయిన్‌లో 75 శాతం విజయం సాధించింది.

## టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు
### చింత సాయినాథ్ జన్మదిన వేడుకలు.



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : టీఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ జన్మదిన వేడుకలను శనివారం నాడు చింత ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, అభిమానుల మధ్యన ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్ మాట్లాడుతూ తన శాయశక్తుల మేరకు ప్రజాసేవలోనే గడుపుతానని తన జీవితం ప్రజాసేవకే అంకితం అని సంగారెడ్డి నియోజకవర్గం ప్రజలందరి ఆశీస్సులు తనపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దిడిగి నాగేష్ సంతోష్ కటకం వీరేశం ధనంజయ్ ఫణి కృష్ణ ర్యాకల వీరేశం సోమశేఖర్ రవికుమార్ బరాడి శివ సర్వర్ పాషా సతీష్ నవాజ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చెన్నబసవేశ్వరస్వామి వారి వెండి
## ఆభరణాల అలంకరణ మహోత్సవ ఆహ్వానం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట పట్టణంలోని శ్రీ చెన్న బసవేశ్వరస్వామి వెండి ఆభరణాల అలంకరణ మహోత్సవం సందర్భంగా ఈ నెల 11/02/2024 ఆదివారం నాడు ఆభరణాల ఉత్సవాలకు హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు పులిమామిడి రాజన్నగారికి వారి నివాసంలో ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమములో ఆలయ కమిటీ అధ్యక్షులు జీర్లపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి నాగన్న, పులిమామిడి వీరేశం, పాండురంగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాజన్న స్వామి మరియు పీఎంర్ యువ సేన నాయకులు పాల్గొన్నారు.

## వొడితల ఇంద్రనీల్ జన్మదిన వేడుకలు



కోహెడ సూర్య మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తనయుడు వొడితల ఇంద్రనీల్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోహెడ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అబ్దుల్ ఖదీర్,బిఆర్ఎస్ పార్టీ కోహెడ మండల యువత అధ్యక్షులు జాలిగం శంకర్,బిఆర్ఎస్ పార్టీ మండలం ఉపాధ్యక్షులు తిప్పారపు నాగరాజు,పోలవేని కుమారస్వామియాదవ్,వట్టిపల్లి రవీందర్ రెడ్డి,ఎర్రవెల్లి శ్రీనివాస్,బబ్బురు శ్రీనివాస్,మంద సురేష్,బిసి నాయకులు పిడిశెట్టి రాజు,ఆరె జగదీష్,రమేష్,వేముల రమేష్,అక్బుతర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే అన్ని విధాల అభివృద్ధిలోకి వస్తాం

బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలి.
: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; విద్య అన్నది అత్యంత ప్రధానమైనదని, విద్యతోనే అన్ని విధాల అభివృద్ధిలోకి వస్తామని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిన్స్ పైప్స్ ఇండస్ట్రీ సహకారంతో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆడపిల్లలకు అండగా ఉన్నత చదువులకు ఆర్థికచేయూత(స్కాలర్షిప్స్) అందించే కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ విద్య అన్నది అత్యంత ప్రధానమైన దన్నారు. అందులో అమ్మాయిలు తప్పని సరిగా చదువుకోవా లన్నారు. తమకంటూ ఓ ఆశయంతో ముందుకు వెళ్లాలని సూచించారు.తమ ఆశయాన్ని సాధించేలా చదువుకోవాలని ఉద్బోదించారు. ఈ సందర్భంగా ప్రిన్స్ పైప్స్ యజమాన్యాన్ని, మహిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. సదాశిపేట మండలంలోని వెంకటాపూర్, కోనాపూర్, వెల్టూర్, నిజాంపూర్, నంది కంది, పెద్దాపూర్, కోల్కూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులలో చదువులో చురుకైన 50 మంది బాలికలను గుర్తించి, వారు పదవ తరగతి తదుపరి చదువు కొనసాగించడానికి ప్రిన్స్ పైప్స్ వారు ఆర్థిక చేయూతగా ఒక్కొక్కరికి పదివేల రూపాయల స్కాలర్షిప్ ను అందిస్తున్న ట్లు జిల్లా విద్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. సంబంధిత స్కాలర్షిప్ ను ఆయా విద్యార్థుల ఖాతాలలో జమ చేస్తారని తెలిపారు. అదేవిధంగా సంబంధిత (7 ) పాఠశాలల్లోని 8, 9వ తరగతి చదువుతున్న 412 మంది విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్, పెన్నులు, తదితర కిట్స్ ను అందజేస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఏడు పాఠశాలల్లో గుర్తించిన 50 మంది పదవ తరగతి విద్యార్థులకు సంబంధించిన ఐదు లక్షల రూపాయల చెక్కును, 8 ,9వ తరగతి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, కిట్స్ ను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర్లు, ఎంఈఓ, ప్రిన్స్ పైప్స్ ఇండస్ట్రీ ప్రతినిధులు, మహిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

– సెయింట్ జాన్స్ హై స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం



సిద్దిపేట రూరల్ మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణం ఖాదర్ పురాలోని సెయింట్ జాన్స్ హైస్కూల్ లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించారు.ఈ సందర్భంగా డీఈవో గా అబ్దుల్ ఫరదిన్ సయీద్, యం ఈవోగా వినయ్ వర్మ, కరస్పాండెంట్గా ముహమ్మద్ రాహి షోద్దీన్, ప్రధానాపాధ్యాయురాలుగా సైమిన్ సిద్ధిఖా వ్యవహరిం చగా, మిగతా పదవతరగతి విదార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.అనంతరం పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు రేచల్ అనిత మాట్లాడుతూ విద్యార్థుల చక్కటి భవిషత్తుకు పాఠశాల దశలోనే పునాదులు వేసుకోవాలని సూచించారు.అదేవిధంగా కరస్పాండెంట్ సెల్వ రాజు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చక్కటి క్రమశిక్షణతో ఉంటేనే భావి భారత పౌరులుగా తయారవుతారని, పాఠశాల దశలతోనే విద్యార్థులే ఉపాద్యాయులుగా వ్యవహరించడం అనేది ఉపాధ్యాయ వృత్తి విశిష్ఠతను వారే స్వయంగా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయి బృందం విద్యార్థుల ను అభినందించారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

-అపరిమిత వ్యక్తులను నమ్మరాదు
-చదువు ఒక్కటే మన జీవితాన్ని మార్చగల శక్తి
-జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు




జగదేవపూర్, మేజర్ న్యూస్ : ఉచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని చదువు ఒక్కటే మన జీవితాన్ని మార్చగల శక్తి గజ్వేల్ షీ టీం ఏఎస్ఐ శ్రీరాములు అన్నారు . ఈ సందర్భంగా జగదేవపూర్ మండలంలోని మునిగడప జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు శనివారం రోజున సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని
ఒకరికొకరు చదువులో సహాయం చేసుకుంటూ ఒక లక్ష్యం, గోల్ ఏర్పాటు చేసుకుని దాని కనుగుణంగా కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బాల్య వివాహాలు, మానవ అక్రమా రవాణా గురించి సమాచారం ఉంటె మాకు తెలియజేయాలని సూచించారు. సెల్ ఫోన్స్ అవసరం మేరకు ఉపయోగించాలని, ఎవరు కూడా సైబర్ నేరాలకు గురికావద్దు అని, తెలియని వ్యక్తులు నుండీ వచ్చే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, బ్యాంక్ అధికారులము అంటు ఎవరైన ఫోన్ చేసి అకౌంట్ వివరాలూ అడిగితే చెప్పవద్దు విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేయాలని సూచించారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడు షీటీమ్ అండగా ఉంటుందని తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని ఈ వయసులో ప్రేమ పెళ్లి అంటూ చెప్పే వారి మాటలు నమ్మవద్దని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చదువుకోవాలని మనిషి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటేనని చదువు ఉంటే ఎక్కడైనా బతుకుచ్చని తెలిపారు. ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ కనకయ్య, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, కానిస్టేబుళ్లు రామచంద్రారెడ్డి, మహేష్, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, లావణ్య.

# సిఐటియులో చేరిన భవనిర్మాణ కార్మికులు

- ఆ సంగటిత రంగ కార్మికులకు సమగ్ర శాసనం తేవాలి
- జెండా ఆవిష్కరించిన సిఐటియు నేత కే.రాజయ్యా
- మోడీ విధానాలపై 16 న సమ్మె



గుమ్మడిదల మేజర్ న్యూస్:అన్నారం గ్రామంలో భవనిర్మాణ కార్మికులు సీఐటియు లో శనివారం చేరడం జరిగింది.అనంతరం జండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. దీనికీ ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య హాజరై జెండా ఆవిష్కరించడం జరిగినది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటితంగా కార్మికులకు సమగ్ర శాసనం తేవాలని ఆయన డిమాండ్ చేశారు, కార్మికుల సమస్యలపై నిరంతరం సీఐటీయూ పోరాడుతున్న సంఘం సి ఐ టి యు అని అన్నారు, భవనిర్మాణ కార్మికుల కిచ్చే పారితోషికాలను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు ,ఆ స్కీములో ఉన్న వాటన్ని టిని సమీక్షించి, ప్రస్తుత ధరలకు అనుకూలంగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, అసంగటిత రంగ కార్మికులకు ఈఎస్ఐ,పిఎఫ్, పెన్షన్, ప్రమాద బీమా, రేషన్ కార్డుల్లు, ఇళ్ల స్థలాలంటి సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. భవనిర్మాణ కార్మికులు అత్యంత పేదరికంలో జీవిస్తున్నారని, ఉపాధి కోసం ఎదురు చూడాల్సి వస్తుందని ఆయన అన్నారు, నెలకు పది రోజులు కూడా ఉపాధి దొరకట్లేదని ఆయన అన్నారు,ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని, సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ నాయకులు నాగేశ్వరరావు, నాయకులు బిక్షపతి, నరేష్, హ మాలీ నాయకులు,ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలి

– అవధూత గిరి మహారాజ్
–అయోధ్య రాముడి ప్రసాదం పంపిణీ ప్రారంభం



ఝరాసంగం,మేజర్ న్యూస్:ఆధునిక యుగంలో ఎవరైనా సరే ఆధ్యాత్మికత, సేవా భావం కలిగి ఉండాలని బర్దీపూర్ శ్రీదత్త గిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూవతగిరి మహారాజ్, ఉత్తర పీఠాధిపతి మహంత్ డాక్టర్ సిద్దేశ్వర స్వామి సూచించారు. పైడి ఎల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్, నియోజకవర్గాలకు అయోధ్య శ్రీ రామ జన్మభూమి వారి ప్రసాదాన్ని పంపిణీ కార్యక్రమానికి ఇక్కడ ప్రారంభించారు. ఆధునిక సమాజంలో పని ఒత్తిడి తదితరలతో మనిషి ఒత్తిడికి గురి అవుతున్నారని ఆధ్యాత్మికత, సేవాభావంతో మెలిగితే మానసిక ప్రశాంతత నెలకొంటుందన్నారు. పైడి ఎల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎల్లారెడ్డి మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు అయోధ్య శ్రీ రామచంద్ర ప్రభు ప్రసాదాన్ని అందజేయడం సంతోషిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి ప్రసాదాన్ని అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు వెల్లడించారు.ఈ కార్య క్రమంలో ట్రస్ట్ ఇంఛార్జి టి. కృష్ణారెడ్డి, నాయకులు లక్ష్మి,సంతోష రెడ్డి, చంద్రకాంత్, వెంకటేశం,విశ్వనాథయాదవ్, దుర్గయ్య,సతీష్ శివశక్తి గుప్త, శ్రీనివాస్, ఓంకార్, శివకుమార్,రాములు,విష్ణువర్ధన్ రెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు.